www.vaarthavedhikasurya.com
RNI: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
SCAN ME
తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 21 | బుధవారం | 25, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## నేను బాబుతో అంటకాగాలనుకుంటే
# అక్కడే ఉండేవాణ్ణి కదా?

- చంద్రబాబును కాదని కాంగ్రెస్ లో చేరి ప్రజల్తో కదం కదం కలిపా
- గోదావరి బనకచర్లపై శాసనసభలో చర్చ పెడదాం.. స్పీకర్‌కు లేఖ రాయి
- నువ్వు చెప్పిన తారీకున అసెంబ్లీ పెట్టించే బాధ్యత మా మంత్రి శ్రీధర్ బాబు తీసుకుంటారు
- మామ శకుని అయితే అల్లుడు శనీశ్వరుడు
- కాళేశ్వరం కూలేశ్వరమై లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయినయ్
- తెలంగాణ రాష్ట్రం రాకముందు మీ ఆర్థిక పరిస్థితి ఏంటి?
- మొయినాబాద్‌లో హరీష్ రావుకు ఫామ్ హౌస్ ఎట్లా వచ్చింది?
- జన్వాడలో కేటీఆర్‌కు, గజ్వేల్‌లో కేసీఆర్‌కు ఫామ్ హౌస్‌లు ఎట్లా వచ్చినయ్ ?
- 18 నెలల్లో రైతుల కోసం 1 లక్షా 4 వేల కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్న చరిత్ర మాది
- రైతు భరోసా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్24(వార్త వేదిక సూర్య):** సచివాలయం సాక్షిగా రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు ఇవాళ పండుగ చేసుకుంటున్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రైతాంగం అండతో చిన్న వయసులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టా. తెలంగాణ చరిత్ర భూమి చుట్టూనే మన పోరాటాలు, త్యాగాలు. ఉన్న ఊరిని, సొంత భూమిని తల్లిదండ్రులతో సమానంగా చూసుకుంటాం. ప్రజా ప్రభుత్వంలో మా మొదటి ప్రాధాన్యత రైతులు. ఆ తరువాత మా ఆడబిడ్డలు, ఉద్యమకారులు, విద్యార్థులు. ఆనాడు కేసీఆర్ రైతు బంధు ఎగ్గొడితే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.7625 కోట్ల నిధులను విడుదల చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఆత్మగౌరవాన్ని నిలబెట్టాం.

25 లక్షల 35 వేల 964 మంది రైతులకు రూ. 20 వేల 617 కోట్లు వారి ఖాతాల్లో వేసి రుణవిముక్తులను చేశాం. ఆగస్టు 15, 2024 న రైతులను రుణ విముక్తులను చేశాం. ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ చెప్పిండు. ప్రభుత్వం వ్యాపారం చేయదు.. వడ్లు కొనం అని మాట్లాడిండు. కానీ ప్రజా ప్రభుత్వంలో వరి పండించండి. చివరి గింజ వరకు కొనడమే కాదు, మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని మాట ఇచ్చాం

మా మాటపై నమ్మకంతో రైతులు దేశంలోనే అత్యధికంగా వరిపండించే రాష్ట్రంగా నిలబెట్టారు. 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే తెలంగాణను మొదటి స్థానంలో నిలిపారు. దళారుల దోపిడీని నిలువరించి రైతును ఆదుకున్న చరిత్ర ప్రజా ప్రభుత్వానిది. సంబ వడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.

కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్యాన్సర్ బారిన పడేసి మాకు అప్పగించారు. మామ శకుని అయితే అల్లుడు శనీశ్వరుడు. శకుని మామకు తగ్గట్టు శనీశ్వర అల్లుడు జమై రైతులకు మీరేం చేశారని మాట్లాడతుండ్రు. ఆనాడు రైతు భరోసా ఇవ్వాలంటే కోకాపేటలో భూములు అమ్మిండ్రు. రైతు రుణమాఫీ చేయాలంటే ఔటర్ రింగ్ రోడ్డును తెగనమ్మిండు. రైతుల పేరుతో అప్పులు చేసిండు.. దోపిడీ చేసిండు.

రైతులకు నీళ్లిస్తామని కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు కొల్లగొట్టిండు. రైతుల ముసుగులో,

మిగతా 2లో..

## రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు

- డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జమిలి ఎన్నికలు
- నేను గ్రామాల్లోకి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నా
- జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలి
- పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్24(వార్త వేదిక సూర్య):** పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు పోతాం. పార్టీ, ప్రభుత్వం జోడెద్దులులా పనిచేయాలి. 18 నెలల ప్రభుత్వపాలన గోల్డెన్ పీరియడ్. బూత్,గ్రామ,మండల స్థాయిలో పార్టీ కమిటీ లు ఏర్పాటు చేయాలి. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి సమర్ధ వంతంగా తీసుకెళ్ళగలుగుతాం.పార్టీ నిర్మాణం పైన పీసీసీ దృష్టి సారించాలి. పార్టీ నాయకులు అంతా ఐక్యం గా పని చేయాలి. మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా

మిగతా 2లో..

## జనంలోకి వెళ్లి.. జరిగిన అభివృద్ధి చెప్పండి

- ప్రభుత్వానికి-పార్టీకి మీరే అనుసంధానకర్తలు
- మళ్లీ అధికారంలోకి వస్తే పదవులన్నీ మీవే
- పార్టీ పదవి అని చిన్న చూపు చూడొద్దు
- పీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూన్24(వార్త వేదిక సూర్య):** నూతన పీసీసీ కార్యవర్గానికి అభినందనలు. కార్యకర్త స్థాయి నుంచి అనేకమంది ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, పీసీసీ అధ్యక్షులుగా ఎదిగారు. పార్టీలో బాధ్యతలు నిర్వహిస్తే పదవులు వచ్చి తీరుతాయి. నాకు కాంగ్రెస్ పార్టీ భాధ్యతల తోనే ముఖ్యమంత్రి పదవి దక్కింది. పార్టీ బాధ్యతలు మోసిన 65 మందికి ప్రభుత్వంలో పదవులు ఇచ్చాం. పార్టీ

మిగతా 2లో..






## మళ్లీ తెలంగాణకు ఐఏఎస్ ఆమ్రపాలి

- క్యాట్ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, జూన్24(వార్త వేదిక సూర్య):** ఐఏఎస్ అధికారి ఆమ్రపాలికి క్యాట్ శుభవార్త చెప్పింది. ఏపీ నుంచి తిరిగి మళ్లీ తెలంగాణకు కేటాయించింది. ఈ మేరకు మంగళవారం అధికారిక

మిగతా 2లో..




## గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ

- వచ్చే ఏడాదిలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- 'ఎస్ఎల్వీ ప్రో బ్యాడ్మింటన్ స్టేడియం" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జూన్24(వార్త వేదిక సూర్య):** తెలంగాణను "గ్లోబల్ స్పోర్ట్స్ హబ్"గా మార్చాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ బ్రాండ్ మెరవాలనే సంక ల్పంతోనే కొత్త స్పోర్ట్స్ పాలసీకి శ్రీకారం చుట్టామన్నారు. మంగళవారం నిజాంపేట్

మిగతా 2లో..

## పోలవరం-బనకచర్లపై ప్రజల్లోకి వెళ్లండి

- తెలంగాణలో కొందరు రాజకీయం చేస్తున్నారు
- బనకచర్ల వల్ల తెలంగాణకు నష్టం లేదు
- అమరావతిలో భూసేకరణకు పాత నిబంధనలే
- రెవిన్యూ పనితీరుపై పెదవి విరుపు
- జిల్లా, నియోజకవర్గ స్థాయిలో సుపరిపాలనలో తొలి అడుగు
- క్యాబినెట్ భేటీలో మంత్రులకు బాబు దిశానిర్దేశం



**అమరావతి:** వివాదంగా మారిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టులపై మంత్రులు ప్రజల్లోకి వాస్తవాలు వివరించాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. 'ఈ అంశంపై తెలంగాణలో కొందరు నాయకులు రాజకీయం చేస్తున్నారు. బనకచర్ల వల్ల తెలంగాణకు నష్టమేమీలేదు. వృధాగా పోయేనీటినే వాడుకుంటున్నాం. మనం ఏ రాష్ట్రంతోనూ ఘర్షణ కోరుకోం. తెలంగాణ కట్టే ప్రాజెక్టులపై మనం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేద'ని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

క్యాబినెట్ భేటీ తర్వాత పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టులపై తెలంగాణ నేతల విమర్శలు, అమరావతిలో మలి దశ భూసేకరణ, సుపరిపాలనలో తొలి అడుగు అంశాలపై

మిగతా 2లో..

## ఏం సాధించారని రైతు సంబరాలు?

- ఇది ఎన్నికల స్టంట్‌గానే రైతులు చూస్తున్నారు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్24(వార్త వేదిక సూర్య):** రైతుల్ని నిండా ముంచి నమ్మించి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాలా రేవంత్ రెడ్డి? ఏం సాధిం చారని రైతు సంబరాలు చేసుకుంటున్నారు? రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టు బడి సాయంగా కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారు.

కేసీఆర్ గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడు. కానీ ఏనాడు మీలాగా ఇంత హంగామా చేయలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి

మిగతా 2లో..

## నేను నా భార్య సంభాషణ కూడా వినడం నీచం..

- ప్రభాకర్ రావుకి ఆదేశాలు ఇచ్చింది ఎవరో నిగ్గు తేల్చాలి.
- SIB, ఇంటిలిజెన్స్ అన్నీ ముఖ్యమంత్రుల అధీనంలో ఉంటాయి. అప్పటి సీఎం కేసీఆర్ ఉన్నారు
- ఫోన్ ట్యాపింగ్ ఆదేశాలు ఇచ్చింది ఎంతటివారైనా చర్యలు తీసుకోవాలి
- చట్టప్రకారం శిక్ష పడేలా చేయాలి లేదంటే వారితో ఈ ప్రభుత్వం కుమ్మక్కయినట్టే
- కాలయాపనతో ఎవరికి లాభం చేస్తున్నారు?
- ఈ ప్రభుత్వానికి నిజాయితీ ఉందా ? లేదా ?
- మీకు చేతకాకపోతే నిజాయితీగా సీబీఐకి అప్పగించండి వారు తేలుస్తారు.
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట ఈటల రాజేందర్
- ఈటల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన సిట్ అధికారులు

**హైదరాబాద్, జూన్24(వార్త వేదిక సూర్య):** రాజ్యాంగం కల్పించిన వ్యక్తి స్వేచ్ఛ హరించే అధికారం ఎవరికీ లేదు. దేశ భద్రత ప్రజల ప్రాణాలు తీసే వారి మీద పెట్టాల్సిన నిఘా

మిగతా 2లో..



## వ్యవసాయం అంటే కాంగ్రెస్



- కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం
- రైతుల కోసం కాంగ్రెస్ తప్ప ఏ పార్టీ ఆలోచన చేయలేదు
- రైతు బంధు పేరుతో బీఆర్ఎస్ అరకొర డబ్బులు వేసింది.. మిగిలినవన్నీ ఎత్తేసింది
- సెక్రటేరియట్ వద్ద సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, జూన్24(వార్త వేదిక సూర్య):** రైతుల కోసం ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ ఆలోచన చేయలేదని, రైతులను ప్రేమించలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# సీతఫలమండి డివిజన్లో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పర్యటన

**సికింద్రాబాద్, జూన్ 24(వార్త వేదిక సూర్య):**



సీతఫలమండి వీరయ్య గల్లీలో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పర్యటించారు స్థానికుల ఆహ్వానం మేరకు ఆ ప్రాంతంలో పర్యటించారు ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడారు నూతన సీసీ రోడ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా ఇప్పటికే ప్రతిపాదనలు పంపమని త్వరలోనే మంజూరు అవుతుందని అని అన్నారు చెట్టు కొమ్మలు బారీగా ఉన్నాయని హై టెన్షన్ వైర్లకు తాకుతున్నాయి అని అన్నారు సంబంధిత అధికారులతో మాట్లాడి చెట్టు కొమ్మలు తొలగిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరనున్న
# పేదోడి సొంత ఇంటి కల

**ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణగంటి సుభాష్, గ్రామ శాఖ అధ్యక్షుడు లాజర్**

**మహేశ్వరం, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పండగ వాతావరణం లో శర వేగంగా కొనసాగుతుంది. ప్రజలు ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు కట్టుకోవాలి అన్న కలను సహకారం చేస్తూ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం ప్రజాదరణ పొందుతుంది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగా అందని ద్రాక్షాల అదిగదిగో డబుల్ బెడ్ రూమ్ అని చూయించి మా గ్రామస్తులకి ఒక్కరు కూడా ఆ డబ్బులు



బెడ్ రూమ్ ఇండ్లలో ఇల్లు కేటాయించలేదు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల యొక్క అవసరం తెలుసుకుని తమ కళ్ళముందే నాణ్యతతో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో గొప్పదని మా గృహ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రభుత్వాన్ని జీవితంలో మరువబోమని లబ్ధిదారులు కృతజ్ఞత తెలియజేస్తు ప్రజా ప్రభుత్వాన్ని దీవిస్తున్నారు. ఇది కదా పాలన అంటే ఇది కదా ప్రజలకు కావలసిన నాయకత్వం అంటే జై కాంగ్రెస్!జై భారత్, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ , గ్రామపంచాయతీ సెక్రెటరీ, పరమేష్, రాములు, సాయిలు, శంకర్, హాజీ బాబా, చంద్రయ్య, కుమార్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు,

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

**స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్‌ని కలిసి**
**విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**


**సికింద్రాబాద్, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం ఢిల్లీ తరహాలో ఆర్డినెన్స్ తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ నో ప్రాపర్టీ నో లాస్ కింద ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేయాల్సినటువంటి విద్యా సంస్థలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయన్నారు. తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకొని ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలో అడుగుపెట్టింది మొదలు పెన్ను,పెన్సిల్ నుండి పుస్తకాలు,యూనిఫామ్లు,షూస్,టై,బెల్ట్ యదేచ్చగా అమ్ముతు పాఠశాలలను బిజినెస్ సెంటర్లుగా మార్చారని అన్నారు.అధిక ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారాయని అన్నారు.రాష్ట్రంలో విద్య హక్కు చట్టం ఊసే లేదని దీనిపై తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.



## కాటేడాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను కమీషనర్ పర్యటన

**- తక్షణ చర్యలకు ఆదేశం**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** జీహెచ్ఎంసీ కమిషనర్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ కాటేడాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను తాజాగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇండోర్ క్రీడలను వచ్చే వారం రోజుల్లోగా ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఇతర మౌలిక సదుపాయాల విషయంలో కూడా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. స్కేటింగ్ ట్రాక్‌కు రక్షణ రైలింగ్ ఏర్పాటు చేయాలని, స్విమ్మింగ్ పూల్‌ను కూడా త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన క్రీడా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈ, ఎస్.ఇ., ప్రాజెక్ట్ డివిజన్ జోన్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ (స్పోర్ట్స్), డిప్యూటీ కమిషనర్, ఎలక్ట్రికల్ మరియు ఓ ఎం విభాగాల ఇంజినీర్లు, ఏసీపీ, ఎఎంఓహెచ్ తదితర జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



# జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**కులాలుగా చైతన్యం కావాలి - సమూహంగా ఏకం కావాలి**
**ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు.**
**జాతిని నడిపించాం.. గెలిపించాం ఇగ సమాజాన్ని నడిపిద్దాం..**
**రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దాం**
**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ**



**మహేశ్వరం, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, అన్నారు,మహేశ్వరం మండల పరిధిలోని గొల్లూరు, దుబ్బచర్ల గ్రామాల్లో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ,ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ,, జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎం ఎస్ ఫ్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి రఘువరన్ మాదిగ,తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న "రాగల్ల ఉపేందర్ మాదిగ" మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు.వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మందకృష్ణ మాదిగ, అందించారు. అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు. ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు.అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు.

మూడు దశాబ్దాలుగా ప్రజల గొంతుకగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజల హృదయాల్లో నేటికి సజీవంగా బ్రతికున్న ఏకైన ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని, పోరాటాల ద్వారా జాతిని నడిపించాం.. గెలిపించాం, ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దామని, అందుకు నిర్మాణాత్మకంగా బలపడి పీడింపబడుతున్న వర్గం పక్షాన అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా దేశవ్యాప్త ఉద్యమంతో ముందుకు సాగుదామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతనమై మందకృష్ణ మాదిగ,నేతృత్వంలో మహజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని, ఉద్యమానికి సహకరించిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞతగా సన్మానించుకోవాలని పిలుపునిచ్చారు.

ఎమ్మార్పీఎస్ దుబ్బచర్ల గ్రామ కమిటీ. గ్రామ అధ్యక్షులు: ఎర్ర శ్రీధర్ మాదిగఉపాధ్యక్షులు:- నడ్డి అరవింద్ మాదిగ,ఎర్ర రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శి: పొట్టగళ్ళ జయరాజు మాదిగ

కార్యదర్శి:- నరసింహ మాదిగ

సహాయ కార్యదర్శి: నడ్డి నరేష్ మాదిగ,ప్రచార కార్యదర్శి:జుట్టు రమేష్ మాదిగ,కోశాధికారి: అంబేద్కర్ మాదిగ,సలహాదారులు:- ఎర్ర జగన్ మాదిగ, పొట్టగల శేఖర మాదిగ,

ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ

అధ్యక్షులు :- నడ్డి సాయికుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు:- పొట్టగల్ల రాజేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శి: గాదేకాటి మధు మాదిగ,కార్యదర్శి : బన్నీ మాదిగ,

యువసేన కమిటీ

అధ్యక్షులు:- నడ్డి శామ్యూల్ రాజు మాదిగ, ఉపాధ్యక్షులు:- పొట్టగల రాజేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి: నడ్డి సురేష్ మాదిగ,ఎమ్మెస్ పి కమిటీ

అధ్యక్షులు:- నడ్డి గోపాల్ మాదిగ,

ఉపాధ్యక్షులు:- జె రమేష్ మాదిగ,

అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

# ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారానికి ముందుంటాం..

**- నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్**
**తోకల శ్రీనివాస్ రెడ్డి హామీ**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శాంతి నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సౌకర్యాల నేపథ్యంలో, స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించారు బస్తీలో త్వరితగతిన నూతన ఎస్టిమేషన్ తయారుచేసి ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.

లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో ఇటీవల నిర్మితమైన సీసీ రోడ్డు పనులను , అనుసంధానంగా మిగిలిన రోడ్డు అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

అభివృద్ధి పనుల్లో ఎక్కడా నాణ్యతకు రాజీ పడొద్దని స్పష్టం చేసిన ఆయన, పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే సహించబోమని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ఎప్పుడైనా ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తే వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, హెచ్ఎంసీడబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి అధికారులు వినయ్, రమేష్, కైలాష్, అదికే శివ, మొహమ్మద్ షకీల్, భాస్కర్, శివ, ఉజ్వల్, రిషి, సైనీ, పవన్ సైనీ, నిర్మల్ సైనీ, రణివాస్ సైనీ, రామ్ కుమార్ సంక్లా, రవి తదితరులు పాల్గొన్నారు.





# సమాజ భద్రతకు కమ్యూనిటీ భాగస్వామ్యం

**- సీసీ కెమెరాలతో**
**నిఘా పెరుగుతుంది : ఏసీపీ టీ.శ్రీనివాస్**
**పోలీసులు-ప్రజల కలయికకు**
**ప్రతిరూపం కమ్యూనిటీ కెమెరాలు**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కమ్యూనిటీ సీసీ కెమెరాలను అధికారికంగా ప్రారంభించారు. ప్రజల భద్రతను మెరుగుపరచే దిశగా ఈ కెమెరాలను నెలకొల్పారు. ఈ కెమెరాల్లో నాలుగు పాత కర్నూలు రోడ్డులోని "సెవెన్ టెంపుల్స్" వద్ద, జాతీయ రహదారి పక్కన అమ్మవారి దేవాలయం సమీపంలో అమర్చారు. మిగిలిన నాలుగు కెమెరాలను మార్కండేయ నగర్ అమ్మవారి దేవాలయం పరిధిలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేశారు. ఏసీపీ టీ శ్రీనివాస్‌ను దేవాలయం కమిటీ అధ్యక్షులు గద్దె కృష్ణ శాలువాతో సత్కరించారు. సీఐ నరేందర్ ను కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వీడేం రమేష్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ... సీసీ కెమెరాలు నేరాల నివారణలో కీలకపాత్ర వహిస్తాయి. ప్రజల సహకారంతో కూడిన భద్రతా వ్యవస్థ ఏర్పాటే సమాజ భద్రతకు మార్గం. ప్రతి వాడలోనూ ఇటువంటి భద్రతా ఏర్పాట్లు రావాలి. పోలీసులు మరియు ప్రజల మధ్య సమన్వయం ఇంకా బలపడాలి అని అన్నారు.

ఈ కార్యక్రమం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. నరేందర్, దేవాలయ అధ్యక్షులు గద్దె కృష్ణ ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్య నారాయణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడేం రమేష్, చెంచ నర్సింహా, గంజి బుచ్చి రాములు, మామిడి శెట్టి శ్రీనివాస్,యాడిగిరి భాస్కర్, కోట శ్యాం, కోట పవన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**మౌలిక వసతుల కల్పనకు తమవంతు చేయూతనిచ్చిన**
**క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని శ్రీరామ్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని నవ యువ యూత్ క్లబ్ , క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ హాజరైయ్యారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్స్ బుక్‌లను క్లబ్ సభ్యులు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "విద్యాలయం అంటే దేవాలయం లాంటిది. పిల్లల భవిష్యత్‌కు బలం చేకూర్చే బహుముఖంగా అభివృద్ధి చెందే ప్రదేశం ఇది. మౌలిక వసతుల కల్పనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను చాటుకుంటూ, క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ స్వయంగా ముందుకు వచ్చి పాఠశాల అవసరాలైన రేకులు, నీటి ట్యాంక్, గేట్ మరమ్మత్తులు, పెయింటింగ్ వంటి వాటికి తన వంతు సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శంకర్ మాట్లాడుతూ... స్వచ్ఛందంగా ముందుకొచ్చిన కొంపల్లి జగదీష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లత, ఆశజ్యోతి, అల్లాహ్వలి, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వల్లే కాలనీ సమస్య పరిష్కారం అయింది

**ఎల్ బి నగర్, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమల నగర్ కాలనీవాసులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో ఒక ప్రైవేట్ వ్యక్తి కాలనీ స్థలం నాదే అని ఆర్.డీ.ఓ. కార్యాలయం నుంచి స్టేటస్ కో ఆర్డర్ కాపీ తీసుకొని వచ్చిన నేపథ్యంలో మేము వెంటనే సుధీర్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి కాలనీ నందు ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడే జీవనం సాగిస్తున్నారు అని ఆర్.డీ.ఓ.గారికి తెలిపారు. ఆర్.డీ.ఓ. గారు సుధీర్ రెడ్డి కోరిన విధంగా స్టేటస్ కో ఎత్తివేయడం జరిగింది. దానిలో భాగంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి గారిని కలిసి సన్మానించారు.ఈ స్టేటస్ కో ఎత్తివేసిన విషయంలో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు సన్మానం చేయించుకుంటున్నారు అని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కాలనీ సమస్య కేవలం సుధీర్ రెడ్డి వల్లే పరిష్కారం అయింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిట్టకంటి సత్తిరెడ్డి, కాలనీవాసులు టీ.వి.రావు, సుబ్బారావు, గణేష్, ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# సామాజిక సేవలు సేవలందిస్తున్న డాక్టర్ కోకబిక్షంకు పయనీర్ జాతీయ పురస్కారం

**మోత్కూరు, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** సామాజిక సేవలోవిశేషంగా పేరుపొందిన మోత్కూరు మున్సిపాలిటీ పరిధి లోని బుజిలాపురం గ్రామానికి చెందిన ఆర్..ఎం..పి డాక్టర్ కోక బిక్షంకు జాతీయ పయనీర్ పురస్కారం లభించింది. మంగళ వారం నాడు నాంపల్లిలో తెలుగు విశ్వవిద్యాలయంలో నందమూరి తారక రామారావు కళామందిర్ లో పిలంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ అద్దంకి రాజాయోనా , పుడమి సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన పబ్లిక్ సర్వీస్ డే" వేడుకలను నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇండో కేనెడియన్ యూత్ కౌన్సిల్ అధ్యక్షుడు రొయ్యూరి శేష సాయి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని అన్నారు. సమాజం బాగుంటేనే దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అందుకు సేవా రంగంలోని వారు ముందుకు వచ్చి సమాజ నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలు అందించాలని



కోరారు . కల్చరల్ అంబాసిడర్ ఆఫ్ నార్త్ అమెరికా ద్విభాషి ప్రభాశాస్త్రి మాట్లాడుతూ మానవత్వంతో అందించే సహాయం మనిషిని మహోన్నతుడిగా నిలబడుతుం దన్నారు సమాజ సేవ నిర్మాణానికి దిశగా ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు నిరుపేదలకు సహాయం అందించే దిశగా కృషి చేయాలని కోరారు. . తెలంగాణ యువజన సంఘాల సమాఖ్య వ్యవస్థాపకులు డాక్టర్ కూన వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మనం సంపాదించిన దానిలో కొంత పేదలకు సహాయం అందించాలని సూచించారు ఈ సందర్భంగా జాతీయ అవార్డు పురస్కారం అందుకున్న కోక బిక్షం మంగళవారం నాడు విలేకరులకు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పయనీర్ పేరుతో జాతీయ అవార్డు శేష సాయి , కూన వేణు గోపాలకృష్ణ చేతుల మీదుగా అందుకున్నట్లు బిక్షం తెలిపారు.తనతో మరో 20 మందికి పయనీర్ జాతీయ పురస్కారం ,శాలువాలతో నిర్వాహకులు సత్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వద్దిబోయిన బాబు, ప్రముఖ సామాజిక వేత్తలు అంజత్ ఖాన్ ,డాక్టర్ తురగా సూర్యారావు, డాక్టర్ చల్లగాని సతీష్, సాహితి వేత్త జల్లి సుజాత పాల్గొన్నట్లు బిక్షం తెలిపారు. బిక్షం కు జాతీయ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**మోత్కూరు, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** అర్హులైన పేదలందరికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం గత 10 సంవత్సరాలుగా నుంచి ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు., రేషన్ కార్డుల కోసం ఇప్పటికే ప్రజా పాలన, మీ సేవా కేంద్రాలలో పేద ప్రజలు దరఖాస్తులు పెట్టుకున్నారని అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పేద ప్రజల సమస్యలపై ఏనాడూ పట్టించుకోలేదని రేషన్ కార్డుల జారీపై అదిగో ,ఇదిగో అంటూ.. పదేండ్లు కాలం గడిపిందని విమర్శించారు. పేదలను విస్మరించినందున ప్రజలు బి.ఆర్.ఎస్ ను బంగాళాఖాతంలో కలిపివేసి.. కాంగ్రెస్ పార్టీ కి పట్టం కడితే




ప్రస్తుతం ఈ ప్రభుత్వం కూడా కుంటి సాకులతో కార్డులు తొలగించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.కొత్తగా వివాహమైన దంపతులు, వారి, పిల్లల పేర్లు నమోదు చేసుకోవల్సిన ,రేషన్ కార్డులు లేని కుటుంబాలు రాష్టంలో లక్షల సంఖ్యల్లో ఉన్నారని అన్నారు. రేషన్ కార్డులో ఉన్న పేరు తోలగించుకుంటేనే కొత్త అప్లికేషన్ తీసుకుంటామన్నా నిబంధన త్రీవ ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.

ఆరోగ్య శ్రీ తోపాటు ప్రభుత్వ పథకాలన్నిటికీ రేషన్ కార్డు పరిగణలోకి తీసుకుంటు న్నారని అందువల్ల పాత రేషన్ కార్డులో పేరు కట్ అయిన వెంటనే కొత్త కార్డులో నమోదు చేయాలని కోరారు. ప్రజా పంపిణి వ్యవస్థను బలోపేతం చేసి పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల నేపథ్యంలో కేరళ,తమిళనాడు రాష్ట్రలలో ఇస్తున్న విధంగా ప్రతి రేషన్ కార్డుపైన 14 రకాల నిత్యావసరాల వస్తువులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, దడిపల్లి సైదులు పాల్గోన్నారు.

# తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నిక

**బొమ్మలరామారం,జూన్ 24(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని ముదిరాజ్ కమిటీ హాల్లో గ్రామ శాఖ షాదం కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రేగు బాలనర్సయ్య, పరిశీలకులు జేరిపోతుల కుమార్లు హాజరయ్యారు అధ్యక్షులుగా చాగంటిబాల నరసింహా ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గుదే బాల రాజు, కార్యనిర్వాక కార్యదర్శి దాసరి బాల్రెడ్డి, సానల రవీందర్, భైరబోయిన నరసింహ, ఇంకా కార్యదర్శిలు దాసరి జనార్దన్ రెడ్డి, గుండోజు బాల నరసింహ, పంజా శ్రీను, కాంట్రోత్ అమ్మురు, లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు గ్రామ కమిటీ అధ్యక్షులుగా షాదం కిష్టయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మేకల శంకరయ్య, ఉపాధ్యక్షులు కొత్తకొండ వెంకటేష్, కార్యదర్శులు షాదా వీరేశం, మైలారం బాలయ్య, కనిపోయిన బాలరాజు, తుడి రాములు, సోగ్గాడే యాదగిరి, ఉప్పల బాల్రెడ్డి, కోశాధికారి చాడ ప్రభాకర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి పాటుబడినదే తెలుగుదేశం పార్టీ అని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రేగు బాల నర్సయ్య అన్నారు.సంస్థగత ఎన్నికలలో భాగంగా బొమ్మల రామారం మండల కేంద్రంలో మండల పార్టి అధ్యక్షుడు షాగంటి బాలనర్శయ



అధ్యక్షతన నియోజకవర్గ ఇన్చార్జి రేగు బాల నర్సయ్య శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రాబోవుందని అన్నారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు బేతాళ బాల నరసింహ భువనగిరి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుండా భాస్కర్ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**వలిగొండ, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ప్రభుత్వం 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల నిధులు రైతు భరోసా రైతుల ఖాతాలలో జమచేసిన సందర్భంగా రైతు భరోసా సంబరాలలో భాగంగా స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, రైతులకు ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు భరోసా, ఏకకాలంలో 2 లక్షల రుణ మాఫీ, సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్, పేద ప్రజలకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 లకె సబ్సీడీ గాస్ సిలిండర్, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఈ ప్రాంత సాగు నీటి కాల్వల అభివృద్ధికి నిధులు మంజూరు ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ఎన్నో అందజేస్తుందని అన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 23,600 మంది రైతులకు సుమారుగా 33 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భీమా నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, తుమ్మల యూగందర్ రెడ్డి, గూడూరు శివాశాంత్ రెడ్డి,బెలిద నాగేశ్వర్, సామ రాం రెడ్డి,




నోముల మల్లేష్, బోళ్ల శ్రీనివాస్, పలుసం సతీష్, గరిసె రవి,కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

## ఏ.పీ.ఐ.డీ.సీ మాజీ డైరెక్టర్ యాదగిరి రెడ్డి

**మోత్కూరు, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** రైతు సంక్షేమ పట్ల నిబద్ధతగా ముందుకెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు నిజమైన భరోసా కల్పిస్తుందని ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి అన్నారు మంగళవారం నాడు మోత్కూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ శాఖల (సంయుక్తంగా) ఆధ్వర్యంలో టీపీసీసీ పిలుపు మేరకు రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. అనంతరం డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ రైతులకు వరి పంటలకు మద్దతు ధర కల్పించడం పాటు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని తెలిపారు. ఎన్నికల హామీలు భాగంగా దేశంలో ఎక్కడ్ లేనివిధంగా తెలంగాణ




రాష్ట్రంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి అవిశెట్టి ఆవిలిమల్లు, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటే శ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, మాజీ ఎంపిటిసి సభ్యురాలు కురిమిళ్ళ ప్రమీల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, కార్యదర్శి చింత సోమ నర్సమ్మ, స్థానిక కాంగ్రెస్ నాయకులు బయ్యని రాజు, పల్లపు సమ్మయ్య, ఎడ్ల భగవంత్ , పల్లె భిక్షం, కళ్యాణ్ చక్రవర్తి, ఉయ్యాల అంజయ్య, కోల శ్రీను , పోలినేని స్వామి రాయుడు, మెంట నగేష్, కూరెళ్ళ ఉప్పలయ్య ,పాలోజు శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు






## శ్రీ మత్స్యగిరి ఆలయంలో హుండీలు లెక్కింపు

**వలిగొండ, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఆలయంలోని హుండీలు లెక్కించగా 90 రోజులకు గాను 12,82, 858 రూపాయాలి, నిత్యాన్నదాన హుండీలో 3026 రూపాయలు, ఇటీవల నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణం హుండీలో 24,644 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు తెలిపారు: ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు వెంకట లక్ష్మి, ధర్మకర్తలు, వేదపండితులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మోత్కూరు, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనం దున ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఏదైనా సమస్యలు వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

## సి.ఎం. రైతు భరోసా సభకు బయలు దేరిన మహిళ రైతులు

**మోత్కూరు, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** అసెంబ్లీ ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రైతు భరోసా సభకు మోత్కూరు, గుండాల మండలాల మహిళ రైతులు ఆర్టీసీ స్పెషల్




బస్సులో మోత్కూరు నుండి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సి.సి.లు హరిబాబు, లక్ష్మణ్ మహిళ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పొడిచేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ యోగ దినోత్సవం....

**మోత్కూరు,జూన్ 24 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల పరిధిలోని పొడిచేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పర్యావరణ యోగ సూర్య నమస్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ కొండూరు సత్తయ్య హాజరై ప్రకృతిలో సూర్య నమస్కారాలుఏలా చేయాలో



వివరించారు. సూర్యునికి నమస్కారం చేయడం మన ఆరోగ్యానికి మేలు చేసిందని తెలిపారు. ప్రాణాయామం గురించి వివరిస్తూ ప్రకృతి ఆరోగ్యంగా ఉంటే మన శ్వాస కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. యోగా చేసిన తర్వాత ఒక పర్యావరణ కి పనికి వచ్చే పని చేయాలన్నారు.. విద్యార్థులు మొక్కలకు, నీళ్లు పోయాలని తరగతి గదులు పరిశుభ్రత చేసి,చెత్త కాగితాలు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు.

## వానదేవుడా ... కరుణించు ..... విస్తారంగా వర్షాలు కురిపించు.......

**మోత్కూరు, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** వానలు లేక ఓ ప్రక్క రైతాంగం మరో వైపు మూగ పడుతున్న దప్పిక ను తీర్చాలని మోత్కూరు మున్సిపల్ పరిధిలోని గడి బజారు లో మహిలంతా ఒక్కటై కాముడు ఆట ఆడుతూ పాటలు పాడారు.






## నల్లగొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా బైరు రవి



**నల్లగొండ,జూన్ 24 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా చిల్కాపురం గ్రామం తిరుమలగిరి సాగర్ మండలంకు చెందిన బైరు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నియామక పత్రం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ బైరు రవి కి అందజేసారు.అనంతరం బైరు రవి మాట్లాడుతూ.. నామీద నమ్మకంతో ఆర్టిఐ బాధ్యతలు అప్పగించినందుకు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులైన చంటి ముదిరాజ్ కి మరియు రాష్ట్ర నాయకత్వానికి, నా యొక్క నియామకానికి సహకరించిన జనరల్ సెక్రెటరీ సిద్ధం వెంకన్నకి కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టిఏ గురించి జిల్లాలో నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## నిరుపేదల కలలు నెరవేర్చిన ఇందిరమ్మ ఇళ్లు పథకం

**బొమ్మలరామారం, జూన్ 24(వార్తా వేదిక సూర్య):** ఇందిరమ్మ పథకం ద్వారా సొంతింటి కలలు నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలందరూ అండగా ఉంటారని ఎస్సీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాసారం బాబు అన్నారు. మంగళవారం మండలంలోని కాజీపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ఇంటి కలలు నెరవేర్చిన ఇందిరమ్మ పథకానికిపేదల కలలు నెరవేర్చి మండల కేంద్రంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయ్ కుమార్ ,గ్రామశాఖ అద్యక్షులు బాసరం



శ్రీరాములు, గ్రామ ఉపాద్యక్షులు పల్లెపాటి రాములు, శాగంటి సత్యనారాయణ , రామిడి శ్రీకాంత్ రెడ్డి,రాంపల్లి కిషోర్ గౌడ్, పల్లెపాటి రమేష్. తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యలపై అవగాహన కల్పిస్తున్న లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు

**మోత్కూరుఎ జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పారా లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా సభ్యులు కురిమేటి యాదయ్య, కానుగంటి శ్రీశైలంలు అన్నారు. మంగళవారం నాడు మోత్కూరు కేజీబీవీ పాఠశాల విద్యార్థినీలతో



అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆ పాఠశాల ఎస్.ఓ. యాదమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైల్డ్ లేబర్, డ్రాప్ ఔట్ ,నిర్మూలన, బాల్య వివాహాలను నిరోధించడం, బాలల హక్కులు చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాలు గుట్కా, హుక్కా, సెల్ ఫోన్ వాడకం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ విద్యార్థినీలకు ఇతర ఏ సహకార కావాలంటే టోల్ ఫ్రీ 15100 ,1098,102,111,100,181 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించడం తోపాటు మౌలిక వసతులు ఏర్పాట్లు పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది ఎం సుజాత, సిహెచ్ లక్ష్మి భాయి, పి అనిత తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు

**రామన్నపేట,జూన్ 24 (వార్త వేదిక సూర్య):** కార్మిక హక్కుల పరిరక్షణ కోసం, కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగి సోమలు




పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏఎల్ఓ,తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో సమ్మె నోటీసులు అందజేసి అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని అన్నారు.కార్పొరేట్ సంస్థలకు ఎర్ర తివాచీ పరిచి ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. బిజెపి అవలంబించే కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని వర్గాల కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం,మండల నాయకులు వంగాల మారయ్య, నకిరకంటి రాము, బూడిద బిక్షం,వరికుప్పల వెంకటేశం, తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్తి ఆభా జన భాగిదారీ అభియాన్ లక్ష్యాన్ని నెరవేర్చాలి

### - జిల్లా గిరిజన శాఖ ప్రత్యేక అధికారి భాస్కర్



**బొమ్మలరామారం, జూన్ 24(వార్తా వేదిక సూర్య):** భారత స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతోత్స వాల సందర్భంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన గ్రామాల అభివృద్ధికై చేపట్టిన దర్తి ఆభా జన బాగీదరి అభియాన్ పథకం లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా గిరిజన శాఖ ప్రత్యేక అధికారి భాస్కర్ అన్నారు. మంగళవారం మండలంలోని గోవిందు తండా, వాలు తండా గ్రామాలలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ, ఎస్ ఎస్ టి ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం కీసర ఆధ్వర్యంలో ధర్తీ ఆభా జన బాగిదరి అభియాన్ గ్రామసభలను నిర్వహించారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామ తండాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధుల ద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాల సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గిరిజన గ్రామాలను సమగ్ర అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ ఫండ్ సహకారంతో కెనరా బ్యాంకు సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్) ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కీసర ఆధ్వర్యంలో ఆర్థిక అంశాలపై, సైబర్ మోసాలపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గోవింద్ తండా నాయకులు, వాలు తండాకాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీను నాయక్, పంచాయతీ కార్యదర్శులు సురేష్, భూషణ్, చీకటిమామిడి టిజిబి బ్యాంక్ అధికారు లు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వలిగొండ, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
రైతుల అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతువేదికలో రాష్ట్ర ప్రభుత్వం 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా పంపిణి చేసిన సందర్భంగా రైతు భరోసా సంబరాలు నిర్వహించి రైతులతో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ముఖా ముఖి కార్యక్రమం విడోయో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధి సంక్షేమానికి చిత్త శుద్ధితో పనిచేస్తుందని, రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు పంపిణి చేస్తుందని, ఈ ప్రాంత రైతుల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు గోపాల్, వెంకటేశ్వర్ రావు, మార్కెట్ చైర్మన్ భీమానాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపిపి లు నూతి రమేష్, చిట్టెడి జనార్దన్ రెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, బెలిద నాగేశ్వర్, సామ రాం రెడ్డి, తహసీల్దార్ దశరథ, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఏఈవోలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి




**మోత్కూరు,జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామ పరిధిలోని మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు మరొకరికి త్రీవ గాయాలైయ్యాయి. స్థానికులు చెప్పిన తెలిపిన ప్రకారం అడ్డగూడూరు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన పెరిగే రాకేష్ (20) తన వరుసకు అన్నయ్య అయ్యే చుక్క రాజారత్నం(బొడ్డుగూడెం)తో కలిసి హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి ద్విచక్ర బైక్‌పై వస్తుండగా మోత్కూరు మండలం పాటిమాట్ల గ్రామం మల్లన్న ఆలయం వద్దకు రాగానే ఈ ఘటన చోటుచేసుకుంది. ముందుగా వెళ్తున్న ఎదురుగా వస్తున్న వాహనాలు స్పష్టంగా కనపడకపోవడంతో ఎడ్ల బండిని బలంగా ఢీకొనడంలో బైకు ఢీ కొట్టింది. ఈ బైక్ నడుపుతున్న రాకేష్ అక్కడికక్కడే మృతిచెందగా బైక్ వెనుకాల కూర్చున్న రాజారత్నం కి కూడా తనకు బలంగా దెబ్బలు తగలడటంతో అతన్ని మోత్కూరు ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స అందించి .. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. మృతి చెందిన రాకేష్ ను మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

డిగ్రీ చదువుతున్న తల్లిదండ్రులు తమ కుమారుడు ఉన్నత చదువులు చదివి తమను కంటి రెప్పల చూసుకుంటాడని కలలుగన్న ఆ తల్లిదండ్రులను ఆశలు ఆవిరయ్యాయి. రాకేష్ ఆకాల మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.. అందర్నీ కలుపుపోయే రాకేష్ మృతి వార్తా విన్న గోవిందపురం గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ పరామర్శ

**మోత్కూరు, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం మూషిపట్ల గ్రామంలో ఇటీవల బి.ఆర్.ఎస్. నాయకురాలు బుసిపాక బుచ్చమ్మ , బాసోజు సుగుణమ్మ , ఆకాల మృతి చెందడంతో మంగళవారం నాడు తుంగతుర్తి మాజీ అదేవిధంగా మండలంలోని అనాజిపురం గ్రామంలో బి.ఆర్.ఎస్. నాయకుడు చుక్క బిక్షపతి ఇటీవల ఆకాల మృతి చెందడంతో బిక్షపతి కుటుంబ సభ్యులను కిషోర్ కుమార్ పరామర్శించారు.

ఆయా కార్యక్రమంలో బా.రా.స . మండల అధ్యక్షుడు తిరుమలేష్, మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణు మూర్తి, స్థానిక నాయకులు గజ్జి మల్లేష్, నేర్లకంటి మత్స్య గిరి వల్లందాస్ వెంకటయ్య,, ఉప్పల యాదయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నెబోయిన మత్స్యగిరి, బుసిపాక గణేష్, బర్రె శంకరయ్య,

శాసన సభ్యులు గాదారి కిషోర్ కుమార్ వారి పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆ”యా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ మోత్కూర్ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, జిల్లా నాయకులు పైళ్ళ దయాకర్ రెడ్డి, కొండ సోంమల్లు , దాసరి చేకూరి వెంకన్న, చంద్రమౌళి, నిమ్మల సత్యనారాయణ, చుక్కగంగయ్య, మలి పెద్ది నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జనంపల్లి గురుకుల పాఠశాల ఆకస్మిక సందర్శన

### - లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24(వార్త వేదిక సూర్య):**
మండలంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో భాగంగా లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.రాజు సమక్షంలో విద్యా ర్థులకి కల్పించే భోజన సదుపాయాన్ని ప్రిన్సిపాల్ సమక్షంలో పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు.








## న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరబాబు సన్మానించిన పెరిక మధు

**నల్లగొండ,జూన్ 24 (వార్త వేదిక సూర్య):** న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన మాతంగి వీరబాబును మంగళవారం తన ఛాంబర్ లో టీఎల్ఎఫ్ తెలంగాణ లెక్చరర్స్ ఫోరం నలగొండ జిల్లా అధ్యక్షులు పరిక మధు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో వీరబాబు తో పాటు 11 మంది ప్యానల్ ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ ఎన్నికల్లో 286ఓట్లు కలిగిన న్యాయశాఖ ఉద్యోగులు 250 మంది వారి ఓట్లను వినియోగించుకున్నా రన్నారు భవిష్యత్తులో వీరబాబు ఉన్నత శిఖరాలను హించాలని కోరుకున్నట్లు పరిక మధు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గిరిధర్ శ్రీనివాస్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## విద్య ప్రమాణాలను బాల్య వివాహాలను అరికట్టాలి

**దేవరకొండ, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మంగళవారం రోజున కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంలో ఎంఈఓ విద్యా ప్రమాణాలు బాల్యవివాహాలు బాల్య వివాహాల



అనర్థాల గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కొండమల్లేపల్లి ఎంఈఓ నాగేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపాల్ శారద ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి టీచర్లు కవిత అనురాధ శోభ పద్మప్రియ ఆరవ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## నా కుటుంబంపై ఆసత్య పదజాలంతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**మా గౌరవాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు.**

**మా వృద్ధ దంపతులను మానసికంగా కృంగిపోయే విధంగా మాటలు.**

**నన్ను నా భర్తను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి మమ్ములను మాటలతో ఆత్మహత్య చేసుకునేలా చంపాలని చూస్తున్నారు.**

**నల్లగొండ,జూన్ 24 (వార్త వేదిక సూర్య):** అసత్య పదజాలంతో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ నన్ను నా భర్తను మానసికంగా మాటలతో చంపాలని ఇలా చేస్తున్నారని కొప్పుల సునంద మంగళవారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కొప్పుల సునంద మాట్లాడుతూ మాది కేతేపల్లి మండలం సమాజంలో మేము గౌరవంగా




బ్రతుకుతున్నాము. మా ఎదుగుదలను జీర్ణించుకోలేక కొందరు వ్యక్తులు మా కుటుంబంపై కేతపల్లి రెడ్డి సంఘం వాట్సప్ గ్రూపులో అసత్య పదజాలంతో అగౌరవంగా పోస్టులు పెడుతున్నాడని ఆమె ఆరోపించారు. చిట్టి పొట్టి మాటలతో అసత్య పదజాలం వల్ల మమ్ములను ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వీరికి మాకు భూములకు సంబంధించినటువంటి పంచాయితీలు ఉన్నాయన్నారు. మా ఎదుగుదలను ఓర్వలేక ఇలాంటి పనులకు పూనుకుంటున్నారని వృద్ధ దంపతులు కన్నీరు పెట్టుకున్నారు.మా కుటుంబంపై నిందలు వేస్తూ మా పరువు ను సభ్య సమాజంలో తలదించుకునే విధంగా ప్రవర్తిస్తున్నారని వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. వారి వల్ల మా కుటుంబానికి ప్రమాదం పొంచి ఉందని అన్నారు.

## ప్రజా ప్రభుత్వం పండగ వాతావరణంలో రైతు నేస్తం

**- కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి**

**దేవరకొండ, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక కేంద్రంలో తెలంగాణలో వ్యవసాయం దండుగ కాదు పండుగ చేయాలన్న ఆలోచన మేరకు రికార్డు సమయం 9 రోజుల్లో పెట్టుబడి సాయంగా దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు విడుదల చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఇవాళ మన ప్రజా ప్రభుత్వం పండుగ వాతావరణంలో "రైతు నేస్తం" కార్యక్రమం నిర్వహించింది.



**రైతు భరోసా విజయోత్సవ సభ**

**రైతులతో సీఎం ముఖాముఖి**

రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న PCC మెంబర్ & కొండ మల్లేపల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పిఎసిఎస్ డైరెక్టర్లు మాజీ ఎంపీటీసీ లు మాజి సర్పంచ్లు రైతులు , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

**అన్ని శాఖల్లో ఎస్సీ వర్గీకరణను పకడ్బందీగా అమలు చేయాలి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.**

**దేవరకొండ, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా గ్రూప్ -1, గ్రూప్ -2 , గ్రూప్ - 3 ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు

కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల సదస్సు ఎస్సీ కాలనీలో మండల అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో కి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎమ్మార్పీఎస్ విజయం సాధించిందని అన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణలో అన్ని శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కానీ ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలకు దక్కుండ కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో



కేటాయించిన గ్రూప్ -1, గ్రూప్ - 2 , గ్రూప్ - 3 ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని అన్నారు.దాని వల్ల ప్రస్తుతం జరుగుతున్న విద్యా, ఉద్యోగ నియామకాల్లో మాదిగలు నష్టపోతున్నారని అన్నారు.కనుక ప్రభుత్వం ఈ విషయం మీద దృష్టి సారించి ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని అన్నారు.అలాగే ఎస్సీ ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగలకు దూరం చేయాలని చూస్తే సహించబోమని అన్నారు.అన్ని విద్యారంగ నియామకాల్లో, అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ విజయం తరువాత జరుగుతున్న ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భావ దినోత్సవం జూలై 7 న ఘనంగా నిర్వహించాలని , ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి ఇన్చార్జి పోలేని యాదయ్య మాదిగ గడ్డం శ్రీరాములు మాదిగ కొండమల్లేపల్లి టౌన్ అధ్యక్షులు వస్కుల ఇద్దయ్య ప్రధాన కార్యదర్శి అందుగుల జానయ్య మాదిగ ఉపాధ్యక్షులు వస్కుల బాలకృష్ణ మాదిగ సహాయ కార్యదర్శి ఎలిమినేటి అజయ్ మాదిగ కోశాధికారి వసుకుల సైదులు మాదిగ గౌరవ సలహాదారులు అందుగుల శ్రీను మాదిగ ధోనియాల గ్రామ శాఖ అధ్యక్షులు అందుగుల శ్రీను మాదిగ వ స్కుల యాదయ్య మాదిగ ఎ మ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వసుకుల వెంకటేష్ వస్కుల బక్కలయ్య మహిళలు అక్కలు చెల్లెళ్లు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 70వ బ్యాంకు డే వేడుకలు

**దేవరకొండ, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** మంగళవారం రోజు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు బ్యాంకు డే సందర్భంగా రక్తదాన దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు, దేవరకొండ మల్లె పెల్లి నాంపల్లి గుడిపల్లి మల్లె పెల్లి చెరుకుపల్లి పులిచర్ల సిబ్బందితో కార్యక్రమం చేపట్టడం జరిగినది. రక్తదాన శిబిరానికి 72 మంది విచ్చేసి రక్త దానం చేయడం జరిగినది.

ఈ కార్యక్రమాన్ని నల్గొండ రీజనల్ మేనేజర్ కే. శివ కృష్ణ బాబు, సూపరిటెంట్ డాక్టర్ రవి ప్రకాష్, %వాదీ×ూఖఎజ వాదీజ% వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వి టి ,సీఎం ఫణీంద్ర, కామ్రేడ్స్ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ దానాలల్ల రక్తదానం చాలా గొప్పదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 సంవత్సరాల నుండి కష్టమర్స్ కి ఎన్నో సేవలు అందించిందని. ఎంతో మందిని అభివృద్ధిలోకి తీసుకు వచ్చిందని, రైతులని ఆదుకుందని, విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్స్ ఇచ్చి వారి భవిష్యత్తుకి పూల దారి వేయడం జరిగిందని , సమాజ సేవ కార్యక్రమాలలో కూడా ముందుంటుందని ,ఈ రక్తదాన శిబిరాలు గర్భిణీ స్త్రీలకు ఆక్సిడెంట్ అయినవాళ్లకు ప్రాణా






పాయంలో ఉన్నవాళ్లకు ఎంతో మందికి ఉపయోగపడుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా రక్తదానం చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు.

ఈ రక్తదాన శిబిరాలు దేశవ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిందని తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసినందుకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో చరణ్, శ్రీనివాస్, పండు నాయక్, శ్రీరామచంద్రమూర్తి, జయప్రకాష్, సీనయ్య ,సాయి, డీ ఎస్సీ ఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొంద్ర సుజిత్, తాళ్ల సురేష్ ,వెంకట్, రాజకుమార్, ప్రవీణ్, చక్రపాణి, శ్రీకాంత్ ,వెంకటేష్, శివ, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి : యజమానులకు నోటీస్

**నల్లగొండ,జూన్ 24 (వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో పవర్లూమ్ వీవర్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు చంద్రశేఖర్ కు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాయడానికి దూకుడు పెంచిందని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటి రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకువచ్చిందని దీని ద్వారా కార్మికులు కట్టు బానిసలుగా మారే



పరిస్థితి ఏర్పడిందన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, యజమానులతో భేరసారాలాడే హక్కు, పనిగంటలు, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, తదితర హక్కులన్నీ హరింపబడ తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులు ధరలు పెంచి సామాన్యుడు జీవించలేని స్థితికి తీసుకు వచ్చిందని అన్నారు. ప్రజలు పోరాటాల వైపు రాకుండా మతం పేరుతో ప్రజలను చీల్చి తన దోపిడిని కొనసాగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పవర్లూమ్ కార్మికులు, జూలై 9న పనిబంద్ చేసి సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పద్మనగర్ అధ్యక్షులు గంజి నాగరాజు ఐ డి ఏ ఆర్జలవాయి అధ్యక్షుడు పెండెం బుచ్చి రాములు కార్యదర్శులు సూరపల్లి భద్రయ్య దేవులపల్లి గిరిబాబు మహిళా విభాగం కార్యదర్శి మిర్యాల శ్రీవాణి గంజి చంద్రయ్య కర్నాటి శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న కొండమల్లేపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించాలి

**దేవరకొండ, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లిలో పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలం కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి భారీగా ఊరేంపుగా చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ మండల సదస్సుకు ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఎద్దుల ఎల్లయ్య అధ్యక్షతన జరిగినది నాయకులు కార్యకర్తలు సదస్సును విజయవంతం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు మరియు కొండమల్లేపల్లి మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి పోలేని యాదయ్య మాదిగ పాల్గొన్నారు.

ఈ మండల సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ హాజరై ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘకాలంగా కొనసాగిన ఉద్యమం అంతిమంగా విజయం



సాధించిందని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పోరాటం వల్ల 9 శాతం రిజర్వేషన్లు సాధించామని ఈ తొమ్మిది శాతం ఫలాలను అందుపుచ్చుకోవాలని విద్యా ఉద్యోగ రంగాలలో రాణించాలని కొనియాడారు.


ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి పట్టణ అధ్యక్షులు వస్కుల యిద్దయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి అందుగుల జానయ్య మాదిగ



ఉపాధ్యక్షులు ఓస్కుల బాలకృష్ణ మాదిగ సహాయ కార్యదర్శి ఎలిమినేటి అజయ్ మాదిగ కోశాధికారి వాస్కుల సైదులు మాదిగ గౌరవ సలహాదారులు అందుగుల శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వస్కుల బక్కలయ్య మాదిగ వస్కుల వెంకటేష్ మాదిగ మహిళలు అక్కలు చెల్లెళ్లు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన
# జిసిడిఓ కె.అరుంధతి

**నల్లగొండ,జూన్ 24 (వార్త వేదిక సూర్య):** కె జి బి వి గుర్రంపోడ్ మరియు మోడల్ హాస్టల్ గుర్రంపోడు ను జి సి డి ఓ కె.అరుంధతి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ మోడ్ లో వుండే కె జి బి వి పాఠశాలలో వుండే విద్యార్థులు 24/7 (24గంటలు /7రోజులు) హాస్టల్ లో వుంటారు కాబట్టి బాగా చదువు కొని ప్రయోజకులు కావాలని, బాలికసాధికారత సాధించి ఆర్థిక అవసరాలకోసం ఎవరిపైన ఆధారపడకుండా స్వశక్తి ని నమ్ముకోవాలని సూచించారు. విద్యార్థుల పఠన నైపుణ్యం ను పరీక్షించారు, విద్యార్థులకు టీచర్స్ ప్రణాళిక బద్దంగా బోదించాలని సూచించారు.వంటవారు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సుచి శుభ్రం అయిన వాతావరణం లో వంట వండి వడ్డించాలని చెప్పారు. వంట వారు నిర్లక్ష్యం వహించి ఆహారం కలుషితం అయి విద్యార్థులకు ఇబ్బంది కలిగితే ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. ఎ ఎన్ ఎం,స్వీపర్స్ సహాయం తో పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు. కొత్తగా చేరే విద్యార్థులు భయందోలనలకు గురి కాకుండా సిబ్బంది ఒక స్నేహపూర్వక వాతావరణం కలిగించాలని సూచించారు. డ్యూటీ టీచర్స్ విద్యార్థులకు సంబందించిన పాఠశాల హాస్టల్ కు చెందిన అన్ని విషయాలలో అప్రమత్తం గా ఉండాలని సూచించారు. మోడల్ స్కూల్ కేర్ టేకర్ ప్రతి రోజు ఉదయం సాయంత్రం స్టడీ హావర్స్ నిర్వహించాలని సూచించారు. రెండు హాస్టల్ ల సిబ్బంది సమయపాలన



పాటించి జాబ్ చార్ట్ ఫాలో కావాలని సూచించారు.

పాఠశాల ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ, సిబ్బంది రాధ, సులోచన,కవిత, ఉమాదేవి, ధనలక్ష్మి, నెహదీప్తి,నీలవేణి, జ్యోతి, టి జి ఏం ఎస్ జీ హెచ్ కేర్ టేకర్ స్వాతి, ప్రమీల, బోధనేతర సిబ్బంది వున్నారు.



## పరిసరాల పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు..

**మోత్కూరు, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** మున్సిపాలిటీల 100 రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు "పరిసరాలు పరిశుభ్రత" అనే అంశంపై మంగళవారం నాడు వ్యాసరచన పోటీలను మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరస్వామి, ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## విద్యుత్ షాక్‌తో 5 గొర్రెలు, ఒక మేక మృతి

**చౌటుప్పల్,జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని రెడ్డిబావి గ్రామానికి చెందిన ఆవుల శంకరయ్య పంతంగి టోల్ ప్లాజా సమీపంలో మేపుతుండగా అక్కడ నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యుత్ వైర్ల వల్ల గొర్రెలు విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే 5 గొర్రెలు, ఒక మేక మృతి చెందాయి. విద్యుత్ వైర్లను నిర్లక్ష్యంగా వదిలివేసిన టోల్ ప్లాజా యాజమాన్యంపై చర్యలు తీసుకొని నష్టపోయిన తనకు న్యాయం చేయాలని బాధితుడు శంకరయ్య కోరారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చర్యల కోసం సిఎస్‌కు వినతి

**చౌటుప్పల్,జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మునిసిపాలిటీలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నారాయణ, శ్రీ చైతన్య, అంబిటాస్ తదితర పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఛాంబర్లో సి ఎస్ కు నలపరాజు రమేష్ బీ ఆర్ ఎస్ వీ మునుగోడు



నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. చౌటుప్పల్ మునిసిపాలిటీ కేంద్రంలో బహుళ అంతస్తుల భవనాలలో పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధనలను పాటించకుండానే ఏర్పాటు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, నాయకులు నోముల సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లైట్ మోటార్స్ అధ్యక్షునికి ఘన సన్మానం

**చౌటుప్పల్, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోనూ నూతనంగా లైట్ మోటార్స్ వెహికల్ అధ్యక్షునిగా చౌటుప్పల చెందిన వర్గాల రామ గౌడ్ ఎన్నుకున్నారు మంగళవారం సాయంత్రం చౌటుప్పల్ మండల కేంద్రం చెందిన సంఘ సభ్యులు మరియు అభిమానులు మంగళవారం ఆయనను



పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పరకాల రామ గౌడ్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జూపల్లి శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడు అవుశెట్టి నరసింహ యాదవ్, పాలెం శంకర్ గౌడ్, అంతటి నరేష్ గౌడ్, చిక్కుల శ్రీనివాస్ రజక్, తూర్పాటి వెంకటేష్, మలిగే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ పొలిటికల్ వింగ్ కన్వీనర్‌గా అమంచ శివ

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** విశ్వకర్మ యువ యాత్ర: ఐక్యత, స్నేహభావం, సామాజిక అవగాహన లక్ష్యంగా శ్రీశైలం వరకు బైక్ యాత్ర రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నుండి శ్రీశైలం వరకు "విశ్వకర్మ యువ యాత్ర" పేరుతో విశ్వకర్మ యువత ఘనంగా బైక్ యాత్రను నిర్వహించారు.




ఈ సందర్భంగా శ్రీశైలంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ు తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ వింగ్ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించారు అన్నారు. ఈ నియామకం పట్ల ఆయన తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.. శ్రీశైలంలో జరిగిన మీడియా సమావేశంలో అమంచ శివ మాట్లాడుతూ, ఈ యాత్ర ద్వారా విశ్వకర్మ యువతలో నూతన ఉత్సాహాన్ని, సామాజిక బాధ్యతను జాగృతం చేయగలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత బలమైన సంఘటిత ఉద్యమాల వైపు అడుగులు వేస్తామని ఆయన తెలిపారు. మద్దతుగా నిలిచిన ప్రముఖులలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ & ఫౌండర్ విశ్వనాధుల పుష్పగిరి, యువజన విభాగం జాతీయ అధ్యక్షులు కూరెళ్ళ శివరామ్ సహచర విశ్వకర్మ బృందానికి అమంచ శివ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలు

**చౌటుప్పల్, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులను రైతుల అకౌంట్లో జమ చేసిన సందర్భంగా అన్ని రైతు వేదికలలో ప్రభుత్వం అధికారికంగా రైతు భరోసా సంబరాలు నిర్వహించింది. రైతు భరోసా సంబరాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. చౌటుప్పల్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్ర సేన రెడ్డి, ఎంపీడీఓ సందీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, హార్టికల్చర్ ఆఫీసర్ కె కవిత, మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు,



మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఈనాడు స్టాఫర్ దత్తురెడ్డి కుటుంబాన్ని యాజమాన్యం ప్రభుత్వం ఆదుకోవాలి

**- టీజేయు జిల్లా అధ్యక్షుడు షానూర్ డిమాండ్**

**భువనగిరి టౌన్, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
ఈనాడు స్టాఫర్ దత్తు రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక నివాళులు తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు స్టాఫర్ దత్తు రెడ్డి గతం లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టాపర్ గా మరియు ఇటీవల కాలంలో వరంగల్లో విధులు నిర్వహిస్తున్నారని, సోమవారం రోజున గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. అనేక మంది రిపోర్టర్లు విధి నిర్వహణలో, అనారోగ్యానికి గురై, యాజమాన్యాల ఒత్తిడికి, ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో, చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టు యొక్క బతుకులు భరోసా లేకుండా పోయిందని, ప్రభుత్వం కల్పించిన హెల్త్ కార్డులు ఎక్కడ పని చేయకపోవడం ప్రభుత్వం నుంచి కానీ యాజమాన్యం నుంచి కానీ ఎలాంటి గౌరవేతనం కానీ లేకపోవడంతో సమస్యలతో కొట్టుమిట్టాడుతూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్టాఫర్ దత్తు రెడ్డి కుటుంబానికి ఈనాడు యాజమాన్యం,ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని



కోరారు.

ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర నాయకులు సుక్క అశోక్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, మండల అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రేవంత్ సర్కార్ అండ

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల,జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
రైతులకు డ్రైవర్ సర్కార్ నిరంతరం అండగా ఉంటుందని జగిత్యాల





ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం ముఖాముఖి రైతులతో మాట్లాడారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో రైతుల ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు



సముచిత న్యాయం పనిచేస్తుందన్నారు జగిత్యాలకు అధిక నిధులు తీసుకువచ్చి ఎంతో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు రానున్న రోజుల్లో జగిత్యాలలో ఎంతో అభివృద్ధి చేస్తామన్నారు మహిళలకు ప్రభుత్వం ఎంతో అండగా ఉండి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి,మాజీ మార్కెట్ చైర్మన్ ఛైర్మెన్ లు దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, ఎంపీ ఓ వాసవి, ఏవో వినీల,తిరుపతి నాయక్, ఏపీఎం గంగాధర్, మాజీ సర్పంచ్ గోడిసెల గంగాధర్, రాజేశ్వర్ రెడ్డి,మల్లేష్, నారాయణ,రాజీ రెడ్డి,ప్రవీణ్ రావు, కుసరి అనిల్,అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# జులై 9న దేశవ్యాప్త సార్వధిక సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ**

**భువనగిరి,జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
జులై 9న కార్మిక సంఘాల దేశవ్యాప్త సారధిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి మాయ కృష్ణ .
ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు లేబర్ ఇన్సూరెన్స్ ,లేబర్ కార్డు లు ,ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని మాయ కృష్ణ అన్నారు.

మే 20న జరగవలసిన సమ్మెను పాకిస్తాన్ భారతదేశం యుద్ధ వాతావరణ సందర్భంగా వాయిదా వేసుకుని జూలై 9న కేంద్ర ప్రభుత్వం బిజెపి నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ రైతు, వ్యవసాయం, కార్మిక సంఘాల అన్ని కార్మిక సంఘాలతో జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికులతో సమ్మె విశిష్టతను తెలియపరచడం జరిగింది.

బిజెపి రెండవసారి ఎన్నికలలో నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికలలో మాట ఇచ్చి ఇంతవరకు ఉద్యోగాల భర్తీ చేయక అంబానీ ఆదాని లాంటి వారికి కార్పోరేట్ శక్తులకు విమానాలు,పోస్టులు, ఎల్ఐసి, రైల్వే ప్రవేట్ వ్యక్తులకు అప్పజెప్తూ యువతకు ఉద్యోగాలు చేసుకునే పరిస్థితిలో లేక డిగ్రీలు, టెక్నాలజీ, చదివిన యువత భవన నిర్మాణ కార్మికులలో పనిచేస్తూ



జీవితాన్ని గడుపుతున్నారు. దేశవ్యాప్త సారధిక సమ్మెతో కేంద్ర ప్రభుత్వం పునర్ ఆలోచించి ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పకుండా ప్రభుత్వ సంస్థలను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

నిత్యవసర వస్తువులు పైకి పైకి వెళ్తుంటే కార్మికుల కూలీలు పనులు లేక పస్తులు ఉంటూ దొరికిన రోజు అతి తక్కువ కూలితో పని చేయించుకుంటున్నారు. ప్రమాద శక్తులు ఏదైనా జరుగుతే చాలామందికి లేబర్ కార్డు ,లేక ఇన్సూరెన్స్ వర్తించక గతంలో పనిచేసే చోట ప్రమాదవశాత్తు దెబ్బలు తగిలి వికలాంగులుగా మారుతూ మరణించిన వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ నెలల తరబడి తిరగవలసి వస్తున్నది.

భవన నిర్మాణ కార్మికుల కు వారికి సంక్షేమ పథకాలు కార్మికులకు అందని ద్రాక్షలా ఉన్నది ఈ కార్యక్రమంలో ఉడుత సోములు, ప్రసాదు. ,తుర్కపల్లి నరసింహ, శ్రీరాములు, నరసింహ, లక్ష్మణ్ నాయక్ ,కృష్ణ ,దర్శన్ పాల్గొన్నారు.

# మండల ఆధిపత్య పోరులులో నలిగిపోతున్న చింతకుంట్ల ఎస్సీ కాలనీ వాసులు

**ఎస్సీ కాలనీ దళిత వాడపై చింతకుంట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్య వైఖరి**

**ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పంది శ్రీను**

**-ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వస్కుల శ్రీను**

**దేవరకొండ, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
కొండమల్లపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీలో మండల ఆధిపత్య పోరులో నలిగిపోతూ పట్టించుకునే నాధుడు లేక అధికారుల దృష్టికి తీసుకుపోయిన దున్నపోతు మీద వాన కురిసినట్టే చింతకుంట్ల ఎస్సీ కాలనీ నలిగిపోతూ ఉన్నది వీధిలైట్లు రాక వారం రోజులు అయితున్నప్పటికీ కాలనీవాసులు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదు అదే విధంగా అండర్ డ్రైనేజీ లీకేజీ అయ్యి పైప్ లైన్ నుండి దుర్వాసన వస్తున్న వారి దృష్టికి ఎన్నో మార్లు తెలియజేయడం జరిగింది అయినా నిర్లక్ష్య వైఖరి, మిషన్ భగీరథ వాటర్ సమయానుకూలంగా సప్లై లేక పోగా కూలి పనులకు పోయే హరిజన బిడ్డలకు గ్రామ ప్రజలు నానారకాలుగా ఇబ్బంది పడడం





జరుగుతుంది. కావున గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామ సమస్యలపై వారి దృష్టికి తీసుకుపోయిన కూడా పట్టించుకకుండా వ్యవహరిస్తుండడం జరుగుతుంది. ఇట్టి విషయంపై వాస్తవాలు తెలుసుకొని దీనికి సంబంధించిన మండలాధికారులు సమస్యలపై స్పందించి మా యొక్క ఎస్సీ కాలనీ వాసులకు న్యాయం చేయగలరని మా చింతకుంట్ల ఎస్సీ కాలనీ ప్రజలము కోరుకుంటున్నాము కోరుకుంటున్నాము .





# “తమ్ముడు” నుంచి సాంగ్ రిలీజ్

“సంక్రాంతికి వస్తున్నాం” బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ “తమ్ముడు”. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న “తమ్ముడు” సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. “తమ్ముడు” సినిమా నుంచి ‘జై బగళాముఖీ..’ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.

‘జై బగళాముఖీ..’ పాటకు జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు సాహిత్యాన్ని అందించగా, అజనీష్ లోకనాథ్ డివైన్ ట్యూన్ తో కంపోజ్ చేశారు. సింగర్ అబీ వీ ఆకట్టుకునేలా పాడారు. ‘జై బగళాముఖీ..’ పాట ఎలా ఉందో చూస్తే – ‘ జై బగళాముఖీ, జై శివనాయకీ, జై వనరూపిణీ, జై జయకారిణీ, విద్రుమ రూపిణి, విభ్రమ కారిణి, గగనఛత్ర వింధ్యాచలవాసిని, వీర విహారిణి, క్షుద్ర విదారిణి, సర్వజీవ సంరక్షిణి జననీ...’ అంటూ సాగుతుందీ పాట. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి మహిమను కీర్తిస్తూ గ్రామ జాతర వేడుక సందర్భంగా ‘జై బగళాముఖీ..’ పాటను చిత్రీకరించారు.

# ‘కన్నప్ప’గా విష్ణు మంచు న్యాయం చేశారు - ముఖేష్ కుమార్ సింగ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ ‘కన్నప్ప’ జూన్ 27న రిలీజ్ కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో కన్నప్ప రూపొందింది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో చిత్రయూనిట్ ప్రమోషన్స్‌ను కూడా ఉవ్వెత్తున నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ మీడియాతో ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు.

‘మహాభారతం’ సీరియల్ చాలా పెద్దది. అన్ని ఎపిసోడ్స్‌కి నేను దర్శకత్వం వహించలేదు. మరి కొంత మంది దర్శకులు కూడా ఉన్నారు. విష్ణు టీం నుంచి నాకు ఓ సారి కాల్ వచ్చింది. నాతో పాటు ఇంకా కొంత మంది కూడా ఆ సీరియల్‌కు డైరెక్ట్ చేశారు అని చెప్పాను. ఆ తరువాత చాలా రోజుల వరకు కాల్స్ ఏమీ రాలేదు. అనూప్ సింగ్ ఠాకూర్ ఆచారి అమెరికా యాత్ర సినిమాను చేశారు. ఆ టైంలో నా గురించి అనూప్,విష్ణుకి చర్చ జరిగింది. అలా నన్ను మళ్లీ అప్రోచ్ అయ్యారు.

విష్ణు నన్ను హైదరాబాద్‌కు రమ్మన్నారు. ఇక్కడకు వచ్చినప్పుడు ఓ మూడు, నాలుగు గంటలు చర్చించుకున్నాం. అప్పటి వరకు నాకు కన్నప్ప గురించి అంత పెద్దగా తెలీదు. విష్ణు ఈ కథ గురించి చెప్పిన తరువాత చాలా రీసెర్చ్ చేశాను. మళ్లీ మోహన్ బాబు గారు మరోసారి పిలిచారు. మహాభారతం సీరియల్ గురించి నాతో గంట మాట్లాడారు. అప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చించుకున్నాం. అలా నన్ను ఈ చిత్రానికి ఫైనల్ చేశారు.

నేను ఇంత వరకు బుల్లితెరపై చేసినవన్నీ హై బడ్జెట్ ప్రాజెక్టులే. ‘మహా భారతం’ సీరియల్‌ను రూ. 200 కోట్లతో తీశాం. నాకు సినిమాలేమీ కొత్త కాదు. ఇది వరకు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఇంగ్లీష్ చిత్రాల్ని నిర్మించాను. నేను బుల్లితెరకు పని చేసినా, వెండితెరకు పని చేసినా ఒకే మైండ్ సెట్‌తో పని చేస్తాను.

‘కన్నప్ప’ కోసం ప్రతీ ఒక్కరూ అద్భుతంగా పని చేశారు. అందరూ ఎంతో అంకిత భావంతో సెట్స్ మీద వర్క్ చేశారు. వారి వల్లే నా పని చాలా ఈజీగా మారిపోయింది. అక్షయ్ సర్, మోహన్‌లాల్ సర్, ప్రభాస్ సర్, మోహన్ బాబు గారు, విష్ణు గారు, బ్రహ్మానందం గారు ఇలా అందరితో పని చేయడం మరిచిపోలేని అనుభూతి. మోహన్ బాబు ఈ వయసులోనూ ఎంతో ప్యాషనేట్‌గా పని చేశారు. నిర్మాతగా ఒకలా ఉండేవారు.. నటించేటప్పుడు ఇంకోలా అనిపించేవారు.



‘కన్నప్ప’ మీద ఇంత వరకు వచ్చిన చిత్రాలన్నీ చేశాను. కన్నడ, తెలుగు, హిందీలో వచ్చిన చిత్రాలన్నీ చూశాను. అన్నింటినీ గమనించాను. వారిలానే నేను కూడా న్యాయం చేయాలని అనుకున్నాను. విష్ణు గారు కన్నప్ప పాత్రకు వంద శాతం న్యాయం చేశారు. చివరి గంట అద్భుతంగా ఉంటుంది.



# నవీన్ చంద్ర నటించిన ‘షోటైం’ ట్రైలర్

అనిల్ సుంకర ప్రొడ్లీ ప్రెజెంట్.. స్కై లైన్ మూవీస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కిషోర్ గరికిపాటి నిర్మాతగా మదన్ దక్షిణామూర్తి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం షో టైం. ఈ రోజు ట్రయిలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరుపుకుంది. నవీన్ చంద్ర హీరోగా కామాక్షి భాస్కర్ల హీరోయిన్ గా నటిస్తున్న వినూత్నమైన థ్రిల్లర్ చిత్రం జూలై 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర ప్రజెంట్ చేస్తున్నారు.

ట్రైలర్ చాలా ఆసక్తికరంగా సాగుతోంది. ముఖ్యంగా ఒక మర్డర్ చుట్టు అల్లుకున్న కథ అని ట్రయిలర్ చూస్తే అర్థం అవుతుంది. ఈ చిత్రం థ్రిల్ ను పంచడంతో పాటు ఆద్యంతం కామెడీతో అలరించబోతుందని అర్థం అవుతుంది. ఇక కోర్ట్ రూమ్ డ్రామా, పోలీస్ ఇన్వెస్టిగేషన్ సీన్లతో ఊపిరి బిగపట్టి చూసే ఆసక్తికరమైన సన్నివేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రయిలర్ విడుదల కార్యక్రమంలో అతిథులు పాల్గొని మాట్లాడారు. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. చాలా మంచి సినిమా చేసినప్పుడు ఆసక్తితో పాటు ఉత్సాహం, భయం కూడా ఉంటుందన్నారు. డైరెక్టర్ మదన్ తో పని చేయడం చాలా బాగా అనిపించిందని అన్నారు. ఎడిటర్ శరత్, డీఓపీ వినోద్ శ్రమ ఎంతో ఉందన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్రతో పని చేయడం చాలా మంచి అనుభూతి అని చెప్పారు. ప్రొడక్షన్ డిజైనర్ సుప్రియ ఎంతో కష్టపడి, ఇష్టపడి పని చేశారు అన్నారు. రాజరవీంద్ర తో పని చేయడం చాలా కొత్తగా ఉందన్నారు. ఆయన కూడా చాలా కష్టపడ్డారు అని చెప్పారు. నరేష్ తో పని చేయడం కూడా చాలా బాగా అనిపించింది అన్నారు. ఆయనతో చాలా సరదగా పనిచేశామన్నారు. సినిమాలో పని చేసిన పిల్లలు కూడా చాలా బాగా చేశారు అన్నారు. ఈ సినిమాను ప్రెజెంట్ చేస్తున్న ప్రొడ్యూసర్ అనిల్ సుంకరకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ‘సయరా’లో ప్రత్యేకంగా నిలిచే నాలుగో సింగిల్

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి దర్శకత్వంలో ‘సయారా’ చిత్రం రూపు దిద్దుకుంటున్న సంగతి తెలిసిందే. అహాన్ పాండే, అనీత్ పద్దా జంటగా తెరకెక్కిన ఈ చిత్రం నుంచి ఇప్పటికే మోస్ట్ రొమాంటిక్ సాంగ్స్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. ‘సయారా’ ఆల్బమ్‌లోని నాల్గవ పాట హమ్‌సఫర్‌ను తాజాగా విడుదల చేశారు. ఇప్పటివరకు ఈ చిత్రంలోని మూడు పాటలు విడుదల చేయగా అవన్నీ చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. సయారా టైటిల్ ట్రాక్, జుబిన్ నౌటియాల్ పాడిన బర్బాద్ సాంగ్, విశాల్ మిశ్రా ఆలపించిన తుమ్ హో తో పాటలు యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. ఇప్పుడు సంగీత ద్వయం సచెట్-పరంపర పాడిన మరో రొమాంటిక్ పాటను రిలీజ్ చేశారు. మోహిత్ సూరి మొదటి సారిగా ఈ సంగీత ద్వయంతో కలిసి పని చేశారు. దీంతో ఈ పాట మీద సహజంగానే అంచనాలు పెరిగాయి.

అహాన్, అనీత్‌ల కెమిస్ట్రీని చాటేలా సాచెట్-పరంపర జంట అద్భుతంగా ఈ పాటను ఆలపించారు. ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు ఎలా ప్రేరేపించుకుని సంగీతం ఎలా తయారు చేసుకోవచ్చో చూడటానికి సాచెట్, పరంపర నిదర్శనంగా ఉంటారు. ఈ జంట పాడిన పాటతో అహాన్, అనీత్ కెమిస్ట్రీ కూడా మరింతగా ప్రొజెక్ట్ అయింది. సాచెట్, పరంపర మ్యూజిక్‌ను నిశితంగా పరిశీలించడానికి అహాన్, అనీత్ చాలా సమయం గడిపారు. సృజనాత్మక మనసులు ఎలా సహకరిస్తాయో, విభేదిస్తాయో, కలిసి అందమైన సంగీతాన్ని ఎలా సృష్టిస్తాయో నేర్చుకున్నారు. కాబట్టి ఈ చిత్రంలో అహాన్, అనీత్ గురించి మీరు చూసేది చాలా వరకు అది సాచెట్, పరంపర రిఫరెన్స్‌లానే ఉంటాయి. ‘హమ్‌సఫర్’ మా ఆల్బమ్‌లో చాలా ప్రత్యేకమైన పాట. సరైన సహచరుడు ఎదురైనప్పుడు జీవితం ఎంతో గొప్పగా ఉంటుందని చెప్పే సందర్భంలో ఈ పాట వస్తుంది. హమ్‌సఫర్ అనేది మీరు మీ జీవితంలోని ప్రేమతో ఉన్నప్పుడు మీరు పొందే చాలా సంతృప్తికరమైన అనుభూతి గురించి



చెబుతుంది. అక్కడ సమస్యలు ఉండవు.. ఒకరితో ఒకరు పూర్తిగా ఉన్నట్లు భావిస్తారు.



# నెం1 ర్యాంక్ అందుకున్నట్టే

కొంత కాలంగా టాలీవుడ్‌లో నెంబర్ వన్ ర్యాంక్ ఖాళీగా ఉన్న సంగతి తెలిసిందే. స్వీటీ అనుష్క సినిమాలు తగ్గించడంతో? ఆమె రేసులో లేకుండా పోయింది. అప్పటి నుంచి ఆ స్థానం ఖాళీగానే ఉంది. చాలా మంది భామలు వస్తున్నారు గానీ ఎవరూ ఆస్థానాన్ని భర్తీ చేయడం లేదు. సరైన సక్సస్ లేకపోవడం ...ఫామ్..ఫేమ్ కోల్పోవడంతో ఎవరికీ సాధ్యపడలేదు. మరి ఇప్పుడు ఆ స్థానానికి నేషనల్ క్రష్ రష్మికా మందన్నా అన్ని రకాల అర్హతలు సంపాదించిందా? అంటే అవుననే అనాలి. నటిగా ఆమె కెరీర్ గ్రాఫ్ ఎలా ఉంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ లో సక్సస్ ఫుల్ గా కొనసా గుతూనే బాలీవుడ్ కి వెళ్లింది. అక్కడా తిరుగులేని నాయికగా ఎదుగుతోంది. యానిమల్, పుష్ప, ఛావా లాంటి విజయాలు ఆమె స్థాయిని బాలీవుడ్ లో రెట్టింపు చేసాయి. స్టార్ హీరోలే ఆమె తో కలిసి నటించ డానికి ఆసక్తి చూపిస్తున్నారు. పారితోషికం పరంగానూ అమ్మడు హైలోనే ఉంది. తన డిమాండ్ ను ఎవరూ కాదనలే కపోతున్నారు. డిమాండ్‌కు తగ్గ పనితనం రష్మికలో ఉంది కాబట్టే సాధ్యమవుతుంది. టాలీవుడ్ లోనూ ఇది కాదనలేని నిజం. ఇక రష్మిక నటనకు, చలాకీ తనానికి ఫ్యాన్స్ అవ్వడంలో సీనియర్ హీరోలు కూడా ఎక్కడా తగ్గడం లేదు. నటసింహ బాలయ్య నుంచి తొలి ప్రశంసం అందుకుంది. అటుపై కింగ్ నాగార్జున నాగ్ క్రష్‌గా పేర్కొన్నారు. కుబేర సినిమాలో తానే పెద్ద స్టార్ అని నాగ్ అన్నారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మిక విషయంలో ఎక్కడా తగ్గలేదు. రష్మిక నేషనల్ క్రష్ కాదని ఇంటర్నేషనల్ క్రష్ అని కితాబిచ్చారు. రష్మికను తొలి సినిమా నుంచి చూస్తు న్నాను తాను నటిస్తున్న పాత్రలను చాలా క్లోజ్ గా అబ్జర్వ్ చేస్తున్నట్లు తెలిపారు. సౌందర్యతో ఆమె నటన ను పోల్చారు. కళ్లతో నటించగల గొప్ప నటిగా కీర్తించారు. చిరంజీవే అంత పెద్ద మాట అన్నారంటే? టాలీవుడ్‌లో రష్మిక స్థానం గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**